

# ఎడారి నేలపై వెలిసిన స్వర్గం దుబాయ్

వనం నాగయ్య, కెరటం న్యూస్ బ్యూరో

## గ్రామీణ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ కితాబు

1971లో బ్రిటీష్ ప్రభుత్వం నుండి స్వాతంత్ర్యం పొందిన ఒకప్పుటి ఎడారి ప్రాంతం దుబాయి అనంతరం అతి కొద్ది కాలంలోనే అన్ని విధాలుగా అభివృద్ధి చెంది భూలోక స్వర్గంలా విలసిల్లుతోందని తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ అన్నారు. సరిగ్గా డిసెంబరు 2వ తేదీ 1971 న అబుధాబి, మిగిలిన ఐదు ఎమిరేట్స్ దుబాయితో కలసి యునైటెడ్ ఎమిరేట్స్ అనే సమూహ దేశంగా ఏర్పడిన రోజుల్లోనే దుబాయి పర్యటనకు సకుటుంబ సమేతంగా వెళ్లిన దాసరి నరేష్ కుటుంబం దుబాయి అందాలను చూసి ఆనందంతో పాటు ఆశ్చర్యానికి లోనైనట్టు నరేష్ తెలిపారు. దుబాయిలోని పర్యాటక ప్రాంతం అంతా కూడా ఒక విధంగా భూలోకంలో ఉన్నామా..స్వర్గంలో ఉన్నామా అనేలా ఉంటుందని నరేష్ కెరటం న్యూస్ ప్రతినిధికి తెలిపారు. దుబాయి దేశంలోని ఏడు ఎమిరేట్స్ లలో దుబాయ్ ఒకటి. మిగిలినవి అబుదాబి, షార్జా, అలైన్, రాస్ అల్ ఖైమా, ఫుజైరా, ఉమ్మ్ అల్ క్వయిన్ మొదలయినవి ఉన్నాయని అన్నారు. దుబాయ్ సిటీగా పిలిచే ఇది ఆ దేశంలోని ప్రధాన అభివృద్ధి కలిగిన పట్టణమని అన్నారు. దుబాయ్ భారతీయులకు ముఖ్యంగా తెలుగు ప్రజలకు చిరపరచితమైన పట్టణమని నరేష్ అన్నారు. ఇక్కడ అత్యదికంగా వలస తెలుగు ప్రజలున్నారని అన్నారు.



దుబాయిలో పదిరోజుల పాటు తన కుటుంబం వివిధ పర్యాటక ప్రాంతాలైన (విసిటింగ్ ప్లేసెస్) దుబాయ్ దుబాయ్ ఫ్రేమ్ బుర్జ్ ఖలీఫా దుబాయ్ మాల్ మ్యూజియం ఆఫ్ ఫ్యూచర్ డెసర్ట్ సఫారీ బ్లూ వాటర్ ఐలాండ్స్ దిబ్బ బీచ్ ఉమ్మల్ కాయిన్జు జంతు ప్రదర్శనశాల అబుదాబి హిందూ టెంపుల్ లాంటి చారిత్రక ప్రదేశాలను సందర్శించామని తెలిపారు. దుబాయ్ పర్సియన్ గల్ఫ్ సముద్రతీరం వెంబడి ఉందన్నారు. ఈ పట్టణం సముద్రమునకు దాదాపు సమానమైన ఎత్తుకలిగి ఉంది. దుబాయ్ సరిహద్దులు దక్షణాన అబుదాభి, ఉత్తర తూర్పుగా షార్జా, దక్షణౌత్తరంగా ఒమన్, పశ్చిమాన అజమాన్, తూర్పుగా రస్ అల్ ఖైమా, దుబాయ్ పట్టణాన్ని కొంత చుట్టినట్టుగా హత్తా పర్వతశ్రేణి దుబాయి అందాలను కాపాడుతూ ఉంటాయని అన్నారు.

### స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపిన మిత్రులు...

పది రోజుల దుబాయ పర్యటన విజయవంతంగా ముగించుకొని స్వదేశానికి విచ్చేయుచున్న తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దాసరి నరేష్ మరియు వారి కుటుంబ సభ్యులకు వారి మిత్రులు, బంధువులు, శ్రేయోభిలాషులు అందరూ స్వదేశాగమన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సమానత్వ సంఘం తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లూరు నరసింహారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు నరపోగు వీరభద్రం, రాష్ట్ర కోశాధికారి ఇలాసాగరపు ప్రసాద్, రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నవరపు నగేష్, జిల్లా అధ్యక్షులు మరి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు చాపలమడుగు నాగేశ్వరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మోదుగు సుధాకర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కవిడ ఉపేందర్, అధికార ప్రతినిధి షేక్ సిద్దు, జిల్లా గౌరవ అధ్యక్షులు శీలం బాలకృష్ణారెడ్డి, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు తుప్పతి శ్రీనివాసరావు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మారుతి సంపత్, నేలకొండపల్లి మండల నాయకులు కమర్తపు వీర నాగేశ్వరరావు, బోనకల్ మండల నాయకులు యేసుపోగు డేవిడ్ తదితరులు నరేష్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.





